
సూర్యప్రసాదరావు



# సహనానికో సరిహద్దు

''అసలు... మీ మగవాళ్ళని ఎవరండీ... నమ్మమంది! మొన్నటికి మొన్న... ఆ పూల కొట్ల దగ్గర... మిమ్మల్ని చూచి చిరునవ్వు నవ్వింది... అదెవరంటే... ఎప్పుడో... మీ ప్రక్క వాటాలో అద్దెకున్న అమ్మాయని... ఓ అబద్ధం...''

అది... రాత్రి పది గంటల సమయం! ఆ గొంతు ప్రక్కవాటా యిల్లాలిది! వరండాను వేరుచేస్తూ చెక్క కూర్పు పూర్తిగా లేకపోవడం చేత మాటలు స్పష్టంగా వినిపిస్తున్నాయి.

''నిన్న... హవ్వ! సినిమా హాల్లో మీ ప్రక్కన బైఠాయించింది ఎవరంటే... డిగ్రీలో మీ క్లాస్ మేటని అబద్ధం! ఆ వికవికలు... పకపకలు... అంతా చూశాన్లెండి! ఆ మసక వెలుతురులో చేతులు తగిలించడం... నేను చూడలేదనేగా... మీ ధైర్యం...''

''... ...''

''అసలు... ఏమిటండీ? మీ ఉద్దేశ్యం! మీరేమీ మాట్లాడకుండా ఉంటే... నాకే నోరు నెప్పిపుట్టి... ఊరుకుంటాననే గదా... మీ ధీమా!''

'నువ్వేమనుకున్నా సరేనే... వాళ్ళు నాకు స్నేహితులు మాత్రమే!'' యజమాని జవాబు.

''కేవలం... స్నేహమేనా యింకేమయినా...''

''నీ బుర్ర ఎప్పుడూ అనుమానాల పుట్టే! ఎప్పుడూ వుండే భాగోతమేగా! అయినా... అర్ధరాత్రి మద్దెలదరువని... యిప్పుడవన్ని ఎందుకే?''

''ఎందుకా ఈరోజు సాయంత్రం... మన రజనీ టీచర్ యింటికి వస్తే... నేనింట్లో వున్నాననే విషయంకూడా మరచి... ఆవిడతో సరసాలు తెలిశాయి కనుకనే ఈ భాగోతమంతా?''

'అబ్బ! నేనెవరితో మాట్లాడినా... నీ దృష్టిలో సరసాలాడినట్లే! 'ఎదిగున్న పిల్లలున్నారు. వాళ్ళముందు మనం పోట్లాడుకోకూడదు. వాళ్ళకు తెలియగూడదన్న 'యింగిత జ్ఞానంకూడా నీకు లేదు...''

''అలాగని చెప్పి యిన్నాళ్ళు నా నోరు నొక్కారు. మీ గోపాలకృష్ణుడి లీలలు ఎవరికీ తెలియంది! అసలు మీ మగ జాతి యింతే.. పొరుగింటి పుల్లకూర రుచి.

''ఇకనైనా ఆపుతావా... ఆపవా... లేకపోతే...''

''బయటకు పోతానంటారు... పోతే... పొండి! పోయీ.. ఏదో మల్లెపూల కొంపకేగా!...'' ధడాలున తలుపువేసిన చప్పుడుతో ఆవిడ గొంతు కూడా ఆగిపోయింది.

''ఏమిటిరా... రామం! ఈ రామాయణమంతా!'' కుతూహలం పట్టలేక అడిగాను.

''ఆయన భాస్కరరావని... ఓ పెద్ద మెడికల్ కంపెనీ రిప్రజెంటేటివ్! నలుగురు పిల్లలు. పెద్దపిల్ల 'సుజాత' పెళ్ళీడుకొచ్చింది. ఆయన మీద ఆవిడకు ఎక్కడ లేని అనుమానం. ఎవరినైనా కన్నెత్తిచూస్తే చాలు... ఆవిడకూ... యితనికీ కట్టేస్తుంది. ఖర్మకాలి మాట్లాడాడో... ఆరోజు యింట్లో అందరికీ అభోజనమే! అంత రాద్ధాంతం చేస్తుంది!

''భర్త తను గీచిన గీటులోనే ఉండాలనుకోవడం తప్పు లేదు. అలాగని ప్రతీ చిన్న విషయాన్ని పిల్లలతో ఆరా తీస్తూ అతన్ని ఇలా హింసించడం ఏమీ బాగోలేదు. పాపం! పిల్లలు అలా బిక్కచచ్చి చూస్తుంటారు. ఏమి చేయాలో తోచకే ఆఖరికి ఆ పెద్దపిల్లే మిగిలిన వాళ్ళను మరో గదిలోకి తీసుకుపోతుంది. ఎప్పుడైనా... మరీ తప్పదనిపిస్తే... నేనో... మీ చెల్లెలో వెళ్ళి వస్తుంటాం! యిప్పుడు ఆవిడా లేదుగా!''

''అబ్బ! ఆవిడ అంత అనుమానపు మనిషా! అది సరే! మరి ఆయన ప్రవర్తనో...'' నా ముఖంలో క్వశ్చన్ మార్కు రామం గమనించినట్లున్నాడు.

''ఆయన నిజంగా శ్రీరామచంద్రుడు! ఎంత అందగత్తె కనిపించినా తేరపార చూడడు. కాకపోతే... ఎవరైనా పలకరిస్తే... చక్కగా మాట్లాడుతూ అటువంటి మహానుభావుడికే... యిన్ని అగచాట్లు! ఈమధ్యన ఆయన చెప్పుకుంటూ వచ్చాడు... 'పెళ్ళయిన దగ్గరనుండీ భార్యను ప్రాణసమానంగా చూచుకునేవాడట! ఆమె నిద్ర లేచేటప్పటికే కాఫీ సిద్ధం చేసేవాడట! ''అదే ఆయనను చులకన చేసింది. ఆయన క్యాంపుకెళ్తే యిల్లు ప్రశాంతం! తిరిగి వస్తే... షరా మామూలే!''

''అంటే... భార్యను అతిప్రేమగా చూసుకోవడం కూడా నేరమౌతుందని అనుకోడానికి యిది చక్కని ఉదాహరణ అన్నమాట!''

''అబ్బే! అలాగని అందరినీ అనుకోలేమురా! ఆయనే చేతులారా ఆమెను నెత్తికి ఎక్కించుకున్నాడు. యిప్పుడు క్రిందకు దిగలేక పోతోంది.''

రామం నేను చిన్నప్పటినుండి సహాధ్యాయులం! గ్రాడ్యుయేషన్‌లో ఉండగానే రామం పెళ్ళిచేసుకోవడం, పి.జి.లో ఉండగానే జాబ్ రావడంతో ఈ ఊళ్ళో సెటిల్ అయిపోయాడు. నాకు 'పురుష లక్షణం' ప్రాప్తించేసరికి... ఆ వూరికే పోస్టింగ్ రావడం... రామం భార్య పురిటికి పుట్టింటికి వెళ్ళడం ఒక్కసారే జరిగిపోయాయి.

డ్యూటీలో జాయిన్ అయిన తరువాత రూమ్ వెతుక్కుంటుంటే రామం అన్నాడు.

''ఎలాగూ ఆవిడ రావడానికి ఐదారు నెలలు పడుతుంది. అప్పటిదాకా... నా యింట్లోనే ఉండరా? భోజనం ఎలాగూ హోటల్లోనేగా! అప్పటిదాకా... నీకూ నాకూ కాలక్షేపం! మళ్ళీ మన స్టూడెంట్ రోజుల్లోలా గడిపేద్దాం!''

''అది కాదురా! నీకు అనవసరంగా భారం ఎందుకని?''

''నోరు మూసుకోరా! నాకు భారం ఏమిటి? ఉన్నా... లేకపోయినా యింటి అద్దె కట్టవలసిందే! నువ్వు యిక్కడ ఉంటే... ఆ అద్దె మిగులుతుంది. మీ యింటి వాళ్ళకు ఆ డబ్బు కూడా అవసరానికి పంపించవచ్చు!''

నేను మరేమీ మాట్లాడలేకపోయాను.

రెండు వాటాల యిల్లది! ముందు కాంపౌండ్... వరండా, వెనకాల దొడ్డి. వరండాను చెక్క కూర్పుతో రెండు గదులుగా చేశారు. ఉన్న అసౌకర్యం అంతా... కామన్ లెట్రిన్... బాత్‌రూమ్!

దాదాపు నేను వచ్చి నెలరోజులు దాటిపోయినా... యింతవరకూ ఎక్కడా 'ఆవిడ' కనిపించలేదు. అక్కడక్కడా ఆ పనీ... యీపనీ చేస్తూ పిల్లలే కనిపిస్తుంటారు. ఒకవేళ ఎప్పుడైనా పెరట్లో కనిపించీ కనిపించగానే యింట్లోకి వెళ్ళిపోయేది!

ఆరోజు... సినిమాకు వెళ్ళి భోంచేసి రావడం బాగా లేటయ్యింది. అప్పటికే యిల్లంతా లైట్లువేసి వుండడం మాకు ఆశ్చర్యం కలిగించింది.

వారింట్లో నిలబడి వున్న వ్యక్తి 'హలో' అంటూ రామాన్ని పలకరించాడు.

''హలో! ఎప్పుడు వచ్చారు?'' రామం అతన్ని ప్రశ్నించాడు.

''సాయంత్రం నాలుగు గంటల బండిలో...''

''అంత అర్జంటుగా వచ్చారేమిటి? ఏమయినా... విశేషమా!''

''అవునండీ... విశేషమే! మీతో వివరంగా చెప్పాలి. ఓ పావుగంట తరువాత వస్తాను. నిద్ర పోకండేం! బై...ది...బై...వీడు ''నావంక ప్రశ్నార్థకంగా చూచాడు.

''చంద్రం...అని... నా క్లోజ్‌ఫ్రెండ్! మనకు కావలసినవాడే! మేము వెయిట్ చేస్తూ ఉంటాం...రండి! తప్పకుండా రండి!''

ప్రక్కలన్నీ సర్దుకొని కబుర్లు చెప్పుకుంటుంటే... 'అతను' వచ్చాడు.

''కుర్చీ... ఉంటే వెయ్యండి! మీకూ ఫ్రీగా ఉంటుంది. నాకూ ఫ్రీగా ఉంటుంది!'' కుర్చీ తెచ్చి వేశాను.

రామం సంభాషణ మొదలుపెట్టాడు. ''చెప్పండి! యింట్లో అంతా బాగానే వున్నారా? అమ్మా, నాన్న, చెల్లెలూ... తమ్ముళ్ళు...''

''అందరూ బాగానే వున్నారు... బాగోలేంది మా అక్కయ్య. మీ అక్కయ్యే!''

''ఏమయింది? యీవిడా బాగానే వుందిగా!'' నేను అన్నాను.

''అయితే... మీకు తెలియదన్న మాట! తెల్లవారుఝామున నాలుగు గంటలప్పుడు టెలిగ్రామ్ వచ్చింది... ''స్టార్ట్ యిమ్మీడియట్లీ... సిస్టర్ సీరియస్! ఉదయం బండిలో బయలుదేరి వచ్చా. పిల్లలు చెప్పారు. 'ఆత్మహత్య చేసుకుంటానని అక్కయ్య తలుపులు వేసుకుందట!' వెంటనే తలుపులు బలవంతాన తెరచేసరికి... అప్పటికే వంటిమీద కిరోసిన్ పోసి కొందట! వెంటనే బావగారు టెలిగ్రామ్ ఇచ్చారు. యిదీ సంగతి!'' అతను చెప్పాడు.

''నిన్న ఎక్కడకు వెళ్ళావురా చంద్రం!''

''రాఘవ వాళ్ళింట్లో డిన్నర్‌కు వెళ్ళాం! అక్కడ బాగా లేటయిపోయింది?'' అన్నాను.

''బహుశా మీరు వచ్చేసరికే అంతా పూర్తయిపోయి వుంటుంది!''

''అదికాదండి? మీ బావగారు మీ అక్కయ్యను చాలా ప్రేమగా చూస్తుంటారు గదా... అయినా... అటువంటి వ్యక్తిలో యిన్ని అనుమానాలు...'' నేను ఉండబట్టలేక అన్నాను.

''మా చెల్లెలి పెళ్ళి అయ్యేంతవరకూ వీళ్ళింట్లో ఎటువంటి గొడవలు లేవు. చిక్కంతా దాని పెళ్ళి తరువాత వచ్చింది. అప్పటికి యీవిడ పెళ్ళయి పదేళ్ళు! అంత కాలం లేని అసంతృప్తి దాని పెళ్ళితో మొదలైంది'' అతను సమస్యను వివరించారు.

''కారణం ఏమిటో?''రామం అడిగాడు.

''ఈ బావగారికంటే... చిన్న బావగారు హాండ్‌సమ్‌గా ఉంటారు. యిద్దరినీ చూచి ''చిలకాగోరింకల్లా''ఉన్నారన్నారు... అంతే. అక్కయ్యలో యీ విపరీత పరిణామం!''

''మరి. యీ జంట కూడా ఫరవాలేదే!''

''ఫరవాలేదు గానీ. 'మేడ్‌ఫర్ యీచ్ అదర్'కాదుగా!'' అతను అన్నాడు.

''యినేళ్ళ వైవాహిక జీవితం తరువాత అసంతృప్తా...''

''అసంతృప్తి అనేది ఏర్పడేది మరొక వస్తువుతో మన వస్తువును పోల్చుకున్నప్పుడేనండీ! మీ చెల్లెలి పెళ్ళికానంత వరకూ మీ అక్కయ్యలో అసంతృప్తిలేదు. తన భర్తకంటే అందమైన భర్తతో తనకంటే చిన్నదైన చెల్లెలు కాపురం చేస్తున్నదని గ్రహించడం ఆమెలో అసంతృప్తి రగిలించింది..'' రామం ఎనలైజ్ చేశాడు.

''నిజమే అయి ఉండాలి! అప్పటిదాకా తన భర్తలో కనిపించని అనాకారి తనం.. మాన్లీనెస్.. హాండ్‌సమ్‌నెస్ జ్ఞప్తి కొచ్చాయి. తన మరిదితో పోల్చుకుంది. దానిని వ్యక్తపరిచే మార్గం ఎన్నుకుంది. అదే బావగారిని అనుమానించడం! ''సాలోచనగా అతనన్నాడు.

''మీరేమీ అనుకోనంటే... నేను ఒక మాటంటాను... ఆ అసంతృప్తిని అంతం చేసుకోవడానికి... మరో 'తృప్తి'దారి వెదుక్కోవచ్చుగా! కేవలం ఆర్గుమెంట్ కోసమే సుమా!''

''అటువంటి పని అక్కయ్య జన్మలో చేయదు. మామయ్య లాంటి దగ్గర బంధువులొస్తేనే తలుపు చాటునుండి పలకరిస్తుంది! అటువంటిది. అంత తెగింపు చేస్తుందనుకోను?''

''చూడండి! ఒక్క గీత గీసినప్పుడు అది పెద్దదో.. చిన్నదో తెలియదు. అంటే తన చెల్లెలు తనకంటే ఎక్కువ సుఖపడుతుందనే అసంతృప్తితో భర్త మంచితనాన్ని గమనించలేకపోతోంది. దానికి ఒకటే విరుగుడు! ఆవిడను కొంతకాలం ఒంటరిగా వదిలివేయడం... బంధువులూ, స్నేహితులూ యింటికి వెళ్ళకుండా ఉండడం... అంటే ఒక విధంగా... 'సోషల్ బాయ్‌కాట్' చేయడం! అప్పటికి ఆవిడకు భర్త విలువ తెలుస్తుంది. ఆయన దారిలోకి తప్పకుండా వస్తుంది! ''నాకు తెలిసిన జీవిత సత్యం వివరించారు.

''సరే! ఎలాగూ మీరు వచ్చారుగా! మీ బావగారితో కూడా మాట్లాడి జాగ్రత్తగా ప్రాబ్లెమ్ టాకిల్ చేయండి. మీ అక్కయ్యకు కూడా నచ్చచెప్పండి...'' ఇలా అయిన దానికీ...కాని దానికీ అనుమానపడి సంసారం నాశనం చేసు



"వచ్చారా? రండి! మా అక్కయ్య ఆ గదిలో ఉరిపోసుకోవడానికి తలుపులేసుకుంది. బహుశా మీ వాటాలోంచి కనెక్షన్ తలుపు తీసి ఉన్నట్లయితే... రక్షించుకోడానికి అవకాశం ఉంటుందేమో... తాళం తీయండి సార్! ప్లీజ్! త్వరగా తీయండి!"

కోవడం మంచిదికాదని!' చెప్పండి... ఆవిడ మీద అయిదు జీవితాలు ఆధారపడి ఉన్నాయని!!''

''నేనూ ట్రై చేస్తాను... వస్తానండి మరి! యిప్పటికే చాలా పొద్దుపోయింది! గుడ్‌నైట్! మళ్ళీ కలుద్దాం'' భాస్కరరావుగారి బావమరిది వెళ్ళిపోయాడు.

తలుపులు గడియవేసి నిద్రకుపక్రమించాం!

మర్నాడు రాత్రి భోంచేసి వచ్చేసరికి మా యింటిముందు తిరనాళ్ళలా జనం నిలబడి ఉన్నారు. భాస్కరరావుగారు గ్రుడ్లనీరు కుక్కుకుంటూ వీధిలోకి చూస్తున్నారు. యింట్లో నుండి బిగ్గరగా పిల్లల ఏడుపులు వినిపిస్తున్నాయి.

ఇంతలో భాస్కరరావుగారి బావమరిది హడావుడిగా బయటకొచ్చారు.

''వచ్చారా? రండి! మా అక్కయ్య ఆ గదిలో ఉరిపోసుకోవడానికి తలుపులేసుకుంది. బహుశా మీ వాటాలోంచి కనెక్షన్ తలుపు తీసి ఉన్నట్లయితే... రక్షించుకోడానికి అవకాశం ఉంటుందేమో... తాళం తీయండి సార్! ప్లీజ్! త్వరగా తీయండి!'' అతని కళ్ళల్లో నీళ్ళు చిప్పిలుతున్నాయి.

వెంటనే తాళం తీశాం! అదృష్టవశాత్తూ కనెక్షన్ తలుపు గడియ తీసే వుంది. తలుపు నెట్టి లోపలకు ప్రవేశించాం.

ఆవిడ మెడకు త్రాడు తగిలించుకొని స్టూలునెట్టివేయడానికి సిద్ధంగా వుంది. భాస్కరరావుగారు ఆవిడను పట్టుకుంటే... నేను స్టూలు లాగివేశా... బావమరిది తాడు విప్పాడు. ఇంతలో రామం తలుపు తీసి పిల్లలను లోపలకు రప్పించాడు.

అప్పుడు చూశాను ఆవిడను..స్పష్టంగా! అంత లావూ, సన్నమూ కాని ఆకారమూ ముఖాన కుంకుమ బొట్టు! చామనఛాయ, గౌరవభావం కలిగించే వస్త్రధారణ!

'ఈ ప్రశాంత మూర్తేనా... యింట్లో... యింత తుఫాను రేకెత్తించేది!'

''నేను నీకేం తక్కువ చేశాన్! యిలా ఉరిపోసుకోబోయావ్! నీవు లేకపోతే పిల్లలు ఏమైపోతారు! నేను వాళ్ళనెలా సాకుతాను? ఎలా పెళ్ళిళ్ళు చేస్తాను? అయినా... అంత చావాల్సిన అవసరం ఏమొచ్చింది... నీకు?'' భాస్కరరావుగారికి ఏడుపొక్కటే తక్కువ.

అక్కడ... మా పని అయిపోయింది కనుక జనాన్ని మెల్లగా పంపించేశాం.

లోపలనుండి భాస్కరరావుగారి ఏడుపు వినిపిస్తోంది. పిల్లల గొంతులూ మంద్రస్థాయిలో ధ్వనిస్తూనే వున్నాయి.

ఇంతలో భాస్కరరావుగారి బావమరిదే బయటకు వచ్చాడు.

''మీరు సమయానికి ఆదుకోబట్టి గానీ... లేకపోతే... మా అక్కయ్య మాకు దక్కేది కాదు... మీ ఋణం ఈ జన్మకు తీర్చుకోలేము...''

''ఋణం... గిణం... అంటూ పెద్ద పెద్ద మాటలు వాడకండి. ఆ మాత్రం సాయం చేయలేని యిరుగెందుకు? పొరుగెందుకు? ఒక నిండు ప్రాణాన్ని కాపాడగలిగే అవకాశం లభించినందుకు చాలా ఆనందంగా వుంది'' రామం గొంతులో ఆనందం ధ్వనించింది.

''అసలేం జరిగిందండీ?'' నేను ప్రశ్నించా.

''వాతావరణం సద్దుమణిగింతరువాత తీరిక చేసుకొని వస్తాను. ఏ రాత్రికైనా మీతో మాట్లాడి రేపు ఉదయం వెళ్ళిపోదామనుకుంటున్నా...''

''తప్పకుండా రండి! మీకోసం ఎదురు చూస్తుంటాం! కనెక్షన్ తలుపు గడియ తీసే ఉంచుతాము. ఎటువంటి సహాయం కావలసి వచ్చినా వెంటనే పిలవండి! సందేహం వద్దు. అవసరమైతే లేపండి! మేమిద్దరం వచ్చేస్తాం!''

నేనూ అంగీకారంగా తలూపాను.

భాస్కరరావుగారి బావమరిది వచ్చేటప్పటికి రాత్రి పదకొండు దాటింది. అతనే ఆమె ఉరివేసుకోవడాన్కి పూర్వాపరాలు చెప్పనారంభించాడు.

'మా బావగారు బిజినెస్ టూర్ మీద మా చెల్లెలున్న ఊరికే వెళ్ళారు. లాడ్జిలోనే బస చేశారు. ఉన్న నాలుగురోజులు భోజనానికి వాళ్ళింటికే వెళ్ళేవారు. వారి అన్యోన్య దాంపత్యం గురించి... అతిథి మర్యాదల గురించి అక్కయ్యతో చూచాయగా చెప్పారు. అంతే కొంపలంటుకుపోయాయి.

'అయితే... నా చెల్లెలితో కూడా సల్లాపాలు సాగించారన్నమాట!'

'అవేం మాటలో! ఆ అమ్మాయి నకు చెల్లెలి లాంటిదీ, ఆ భావంతో నేనెప్పుడూ చూడలేదు. లాడ్జిలోనే వున్నాను. అయినా భోజనం తప్పలేదు...'

'చెప్పేవన్నీ... శ్రీరంగనీతులే ఆడది దొరకాలేగానీ... అది ఎవరైనా...'

'నోర్ముయ్!' బావగారిలో భాస్కర తేజం ఒక్కసారిగా ప్రజ్వరిల్లింది... 'నోటికి ఎంత మాట వస్తే... అంతమాట! మరీ పశువులా తయారౌతున్నావ్?' చేయి ఎత్తారు.

అంతే! అక్క గదిలో దూరడం... తలుపులు బిగించడం... తరువాత మీకు తెలిసిందే! క్లుప్తంగా ముగించాడు.

''ఏమయినా సరే! రెండు మూడురోజులు యిక్కడే వుండి ఆవిడను కనిపెట్టుకొని ఉండడం మంచిది. ఇది రెండవసారి ఆత్మహత్యాప్రయత్నం! ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ఆవిడ మీకు దక్కదు. ఈ పరిస్థితిలో మీరు చేయగలిగింది ఒక్కటే! ఇరవై నాలుగు గంటలు ఆవిడను కనిపెట్టుకుని ఉండండి. మేము సలహా ఇచ్చాం.

''అలాగేనండి! రెండురోజులు ప్రయాణం వాయిదా వేస్తాను. గుడ్‌నైట్... వస్తాను!'' భాస్కరరావుగారి బావమరిది వెళ్ళిపోయాడు.

పడుకోవడం బాగా లేటయ్యిందేమో... ''మాస్టారూ... మాస్టారూ'' అంటూ కుదుపుతోంటే యిద్దరకూ ఒక్కసారే మెలకువ వచ్చింది.

(మిగతా 19వ పేజీలో)

ఎవరికీ మనోరథములు సిద్ధింపవు. అందువలన నేను పరమశివుణ్ణి గూర్చి తపస్సు చేస్తాను''అన్నాడు. అప్పుడు యౌగంధరాయణ రుమణ్వంతాది మంత్రులు దండనాయకులు ఈ విధముగా అన్నారు.

''మహాప్రభూ! సేతుబంధమునకై శ్రీరాములవారు సంకల్పించినప్పుడు కపిశ్రేష్ఠులెందరో సహాయము చేశారు. అదే విధముగా మీ తపస్సుతోబాటు మేముకూడా తపస్సులో కూర్చుంటాము. అందరము కలిసి సామూహికముగా సాంబ సదాశివుణ్ణి అర్చిద్దాము'' అన్నారు.

అదే విధముగా మంత్రి సామంతులు పట్టపురాణులు ప్రభువుతోపాటు ఈశ్వరార్చనకు కూర్చున్నారు. అందరూ స్నానములు చేసి ఉపవసించి మూడు రాత్రులు మూడు పవళ్ళు శివార్చన చేశారు. నాల్గవ దినము తెల్లవారబోయే ముందు ధ్యానములో పరమశివుడు దర్శనమిచ్చాడు.

ఉదయన రాజా! నీ సంకల్పము నెరవేరుతుంది. తూర్పు దిశగా విజయయాత్ర సాగించు. త్వరలోనే నీకు లోకోత్తరుడైన కుమారుడు జన్మిస్తాడు. అతడు సమస్త విద్యాధర రాజవంశమునకు మాత్రమేకాక సమస్త భూమండలమునకు అధిపతి అవుతాడు. శుభమస్తు'' అని చెప్పి అదృశ్యుడైనాడు. ఉదయనుడు కన్నులు తెరిచాడు. అప్పుడే తెలతెలవారుతున్నది. వత్సరాజు మనస్సు తేలిక పడింది. తనకు వచ్చిన స్వప్నమును దేవేరులకును, మంత్రి సత్తములకూ చెప్పాడు. సుపుత్ర లాభము కలుగబోతున్నందుకు దేవేరులు సంతసించారు. విజయమునకు పరమశివుడు అభయమిచ్చినందుకు యౌగంధరాయణాది మంత్రులు ఆనందపడ్డారు. ఈ విధముగా తపస్సువలన వారంతా పవిత్రులైనారు. వ్రతమునకు పారణచేసి అందరూ భుజించారు. అప్పుడు యౌగంధరాయణుడు వత్సరాజుతో ఇలా అన్నాడు.

''ప్రభూ! పరమశివుని దర్శనము పొందిన మీరు ధన్యులు. మీ పూర్వీకులు పాతిపెట్టిన ధనము మీకు రత్న సింహాసనము రూపములో దొరికినది. ఇప్పుడు విజయ యాత్ర వలన మహాలక్ష్మిని పొందబోతున్నారు. ఇది స్వార్జితము కాబట్టి దాని విలువ గొప్పది. ఎప్పుడైనా సరే ఒక పురుషుడు స్వార్జిత సంపదలవలననే శోభిస్తాడు. ధర్మార్జితమైన సంపద తరతరములకూ అందుతుంది. అధర్మము చేత లభించే సంపద నీటి తుంపరులవలె అశాశ్వతమైనది. అందువలన ఉత్తముడు ధర్మమార్గమును అనసరించియే ధనమును సముపార్జిస్తాడు. రాజ్యము అనే వృక్షమునకు ధనము వ్రేళ్ళవంటిది. కాబట్టి మనమీ శుభసమయములో మంత్రి సామంతులనందరినీ పిలిచి వరుసగా సన్మానములు చేద్దాము. మనము దండయాత్రకు బయలుదేరు

''ప్రభూ! పరమశివుని దర్శనము పొందిన మీరు ధన్యులు. మీ పూర్వీకులు పాతిపెట్టిన ధనము మీకు రత్నసింహాసనము రూపములో దొరికినది. ఇప్పుడు విజయయాత్ర వలన మహాలక్ష్మిని పొందబోతున్నారు. ఇది స్వార్జితము కాబట్టి దాని విలువ గొప్పది. ఎప్పుడైనా సరే ఒక పురుషుడు స్వార్జిత సంపదలవలననే శోభిస్తాడు. ధర్మార్జితమైన సంపద తరతరములకూ అందుతుంది.

తున్న వార్తను విని ఎంతోమంది రాజులు మనకు ముందుగానే లొంగిపోతారు. ఎందుకంటే ఇప్పుడు మన పరాక్రమమే కాదు. మీ ఇద్దరు మామల పరాక్రమము కూడా వారిని భయభ్రాంతులను చేస్తుంది. ఈ కారణముగా చాలా రాజ్యములను మనము తేలికగానే జయించవచ్చును. అయితే కాశిరాజు బ్రహ్మదత్తుడు మాత్రము అంత సులభముగా లొంగడు. వ్యూహాత్మకముగా బ్రహ్మదత్తుడిని జయించాలి''. యౌగంధరాయణుడు చెప్పిన మాటలను వత్సరాజు శ్రద్ధగా విన్నాడు. వెంటనే సకల సైన్యములను సమాయత్తము చేశాడు. ఈలోగా ఉజ్జయినినుండి దండు తీసుకొని బావమరిది అయిన గోపాలకుడు వచ్చాడు. వత్సరాజు బావమరిదికి సన్మానము చేసి వైదేహ రాజ్యమునిచ్చి గౌరవించాడు. మగధ నుండి ససైన్యముగా పద్మావతీ దేవి సోదరుడైన సింహవర్మ ఈ దిగ్విజయ యాత్రలో పాల్గొనే నిమిత్తము వచ్చాడు. వత్సరాజు ఈ రెండవ బావమరిదికి సన్మానముచేసి చేది దేశమును ఇచ్చి సత్కరించాడు. ఈలోగా భిల్లరాజు పుళిందకుడు తన ఆటవిక సేనలతో వచ్చి కలిశాడు. వత్సరాజు ఆయననుకూడా సన్మానించాడు. ఒకవైపున ఇలా యుద్ధ సన్నాహములు జరుగుతుండగానే యౌగంధరాయణుడు కొంతమంది గూఢచారులను రహస్యముగా కాశి రాజ్యములోనికి ప్రవేశపెట్టాడు. అక్కడ వారు బ్రహ్మదత్తుని గూర్చిన సమాచారమును కాశీ రాజ్యమునకు చెందిన వివరములను సేకరించడం మొదలుపెట్టారు.

''యౌగంధరాయణుడు పంపిన దూతలు సన్యాసులవలె వేషములు వేసుకొన్నారు. వారణాసిలోకి ప్రవేశించి చెట్టు క్రింద కూర్చున్నారు. వారిలో ఒకడు గురువుగాను తక్కిన వారు శిష్యులుగాను అభినయించసాగారు. ఈలోగా ఒక గూఢచారి నగరమంతా పర్యటించి మన రాజ్యమునకు ఒక దైవజ్ఞునుడు వచ్చాడు ఆయన శక్తి అసామాన్యము ఆ స్వాములవారు భూత, భవిష్యత్ వర్తమానములను చెప్పగలిగిన సమర్థుడు''అని ప్రచారము చేశాడు. దానితో జనులు తండోపతండములుగా వచ్చి ఈ దొంగస్వాముల వారిని దర్శించుకోవడం మొదలుపెట్టారు. వారికి భస్మమునో పండునో ఇచ్చి ఆశీర్వదించి భూత భవిష్యత్తులను ఈ గూఢచారి చెప్పసాగాడు.

''స్వామీ! మా పొలము ఈ సంవత్సరము బాగా పండుతుందా అని ఒకరి ప్రశ్న.''

''వెర్రివాడా నీ ఎద్దులను ఎవరో దొంగలించారు అని ఊరికి ఉత్తరాన మర్రి చెట్టు దగ్గర ఉన్నాయి. వెళ్ళి తెచ్చుకో'' అని చెప్పేవాడు దైవజ్ఞుడు. ఆ హాలికుడు పరుగు పరుగున పోయి మర్రిచెట్టును సమీపించేసరికి నిజముగానే అక్కడ ఎద్దులు ఉండేవి. కారణమేమంటే ఈ దొంగ సన్యాసి శిష్యులే ఎద్దులను దొంగిలించి ముందుగానే మర్రి చెట్టు దగ్గర కట్టివేశారన్నమాట.

(మిగతా వచ్చేవారం)

---

(9వ పేజీ తరువాయి)

బావమరిది గారి ముఖంలో ఆందోళన... ఆవేదన... ఆక్రందన?

'మీ అక్కయ్య బాగానే వున్నారా?' లేస్తూనే నేను వేసిన మొదటి ప్రశ్న!

''ఆవిడ బాగానే వుందండీ! తెల్లవారుఝామున లేచి చూస్తే... మా బావగారు కనిపించలేదు...''

ఆయన వెనకాలే బిక్కమొహం వేసుకుని పిల్లలు వాకిట్లో నిలబడి ఉన్నారు.

''అసలెలా జరిగింది?'' రామం అడిగాడు.

''ఏముందీ... మీరు చెప్పినట్లే అందరి ప్రక్కలూ ఒక్క గదిలోనే సర్దుబాటు చేసుకున్నాం. అందరికీ చాలకపోతే... మా బావగారి ప్రక్కన ప్రక్క గదిలో వేయాల్సి వచ్చింది. అందరం తెల్లవార్లూ మా అక్కను కనిపెట్టుకొని మాట్లాడుతూనే వున్నాం. ఎప్పుడు తెల్లవార ఝామున కునుకు పట్టింది. పిల్లలు లేపితేనే నాకు మెలకువ వచ్చింది. చూస్తే మా బావగారు లేరు. ఇల్లంతా వెదికాం... కనిపించలేదు. ఇదీ... ఆయన విడిచి వెళ్ళిన ఉత్తరం...'' ఉత్తరం మా చేతి కందించాడు.

రామంతోబాటు ఉత్తరం మీదకు దృష్టి సారించారు.

హడావిడిగా వ్రాసినట్లున్న దస్తూరి! క్లుప్తంగా వుంది!

''ప్రియమైన బావమరదీ!

శుభాశీస్సులు చెప్పే తీరికా లేదు. ఓపికా లేదు. డైరెక్టుగా వ్రాస్తున్నా! దాదాపు రెండున్నర సంవత్సరాల నుండీ మీ అక్కయ్యతో నరకాన్ని చవిచూస్తున్నా! ఏ అమ్మాయిని చూచినా... ఎవరితో మాట్లాడినా... నాకు అంటగట్టేస్తుంది. క్షణక్షణం అనుమానం. 'పెద్ద పిల్ల పెళ్ళీడుకొచ్చిందనీ... పిల్లల ముందు పోట్లాడుకో కూడదనీ' ఎన్నిసార్లో చెప్పాను. నిన్న... చూచావుగా నా పరువును నడి బజారులో పెట్టింది. నాకూ... సహనం ఎంతకాలం ఉంటుంది. సహనం చచ్చిపోయింది. అందుకే చచ్చిపోయిన వాళ్ళ క్రింద జమై వెళ్ళిపోతున్నా! ఎక్కడికో... నాకే తెలియదు. నీకేం చెప్పేది; కానీ.. ఒక్కటి మాత్రం ఖచ్చితంగా చెప్పగలను. మళ్ళీ... జన్మలో నా ముఖం మీరు చూపించేది లేదు. నీవు మీ అక్కయ్యను, పిల్లలను తీసుకొని మీ యింటికి వెళ్లాను... ఏం చేస్తావో... నీ యిష్టం! మీ నాన్నగారి యిష్టం! యిక నేను కనిపించను. నా గురించి వెతికించినా ఫలితం ఉండదు!

ఇకపోతే... పెద్ద పిల్ల పెళ్ళికి లక్ష రూపాయలు ఎప్పుడో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశాను. అది యీపాటికి మూడు రెట్లు అయి వుంటుంది. ప్రతీ వారి పేర పాలసీలు తీసుకున్నాను. అవి కూడా రెండు మూడు సంవత్సరాలకు మీ చేతికి అందుతాయి. పోతే... నా జీవితం మీద లక్ష రూపాయలకు పాలసీ ఉంది. కొద్దిరోజుల్లో 'డెట్ సర్టిఫికెట్' మీ చేతికందుతుంది. ఆ పాలసీ క్యాష్ చేసుకోండి. నేను మాత్రం ఆత్మహత్య చేసుకోను.

ఒక తీవ్రమైన అసంతృప్తికి అస్తమించిన మంచితనానికి నిదర్శనాన్ని నేను కానీ మీ అక్కయ్య అనుమానాలన్నీ... అభాండాలన్నీ నిజం చేసి నేను సుఖంగానే ఉండడానికి ప్రయత్నిస్తాను. వెదికించే ప్రయత్నాలు చేయకండి. మీకే నష్టం!

నా పిల్లలకు విశదంగా చెప్పు! 'మీ అమ్మ అనుమానాలకు బలై మీ నాన్న యిల్లు వదిలిపెట్టి పోయాడని'... ముఖ్యంగా ఆడపిల్లలకు చెప్పు... కనీసం వారైనా మీ అక్కయ్యల్లా తయారవకుండా ఉంటారు. మరో భాస్కరరావు పశ్చిమానికి క్రుంగిపోకుండా ఉంటాడు. ఆఖరిసారిగా నా పిల్లలకు ముద్దులు అందచేయి... మీ అక్కయ్యకు చివరకు చెప్పేది... ఏది మిగిలింది కనుక...

అసమర్థునిగా మీ కళ్ళముందునుండి పోతున్నా... ఎవరికీ... ఏమికాని... ఏమీ కాలేని...

మీ వాడినని చెప్పుకోలేని

భాస్కరరావు

ఉత్తరం పూర్తిచేసిన నా కళ్ళకే ఎదురుగా వున్న వాళ్ళంతా మసక మసకగా కనిపిస్తోంటే... ఆయనపై ఆధారపడిన వాళ్ళకు... బహుశాప్రపంచమంతా కారుచీకటిగా కనిపిస్తూ ఉండాలి!

ఆ సమయంలో... ఒక్కసారి ఆమె మోహం చూడాలనిపించింది!! ★